నడిరోడ్డుపై వ్యాపారాలు.. నడవడానికి ఇబ్బందులు



2 లో

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 09 జులై, 2025 | పేజీలు : 08



కాళేశ్వరం వద్ద గోదావరి పరవళ్ళు

## ప్రభుత్వ విద్యకి పెద్దపీట

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్య సంస్థల లోనే ఉచితంగా మెరుగైన విద్య దొరుకుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మీనీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్మిషన్‌లపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్‌తో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్మిషన్లకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని కళాశాలలో సౌకర్యాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, డీఈవో, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సిగాచి పరిశ్రమను అధ్యయనం చేసిన ఎన్‌డిఎంఎ కేంద్ర బృందం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలాన్ని నిశితంగా ఎన్‌డిఎంఏ కేంద్ర బృందం అధ్యయనం చేసారు. ఇటీవల భారీ ప్రమాదం జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీ మంగళవారం జాతీయ విపత్తు నివారణ సంస్థ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ కేంద్ర బృందం కమిటీ సభ్యులు సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలపై నిశితంగా అధ్యయనం చేశారు. పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదానికి గల కారణాలు అధ్యయనం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పరిశ్రమలలో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్వహణ సంస్థ కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘటన జరిగిన తీరును బృందం సభ్యులకు వివరించారు. ప్రమాదం జరిగిన తరువాత చేపట్టిన సహాయక చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ,పరిశ్రమల శాఖ అగ్ని మాపక శాఖ కార్మిక శాఖ ,పోలీసు ,రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.






### ప్రాణహితకు పోటెత్తిన వరద ఉధృతి

### ఎగువ మహారాష్ట్ర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద మంగళవారం గోదావరి పరవళ్ళు తొక్కుతోంది. మహారాష్ట్ర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువలోని ప్రాణహిత నదికి వరద ఉధృతి పోటెత్తి కాళేశ్వరం వద్ద గోదావరిలో చేరుతుండటంతో గోదావరి ఉధృత రూపం దాల్చింది. త్రివేణి సంగమం పుష్కర ఘాట్ వద్ద నీటిమట్టం స్నాన ఘట్టాలను తాకి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతుండటంతో గోదావరి జళకళ సంతరించుకుంది. కాళేశ్వరం వద్ద గోదావరిలో వరద ఉధృతి భారీగా చేరి దిగువలోని మేడిగడ్డ బ్యారేజి వైపు 1,33,830 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.

## ఇవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్ లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శిక్షణ సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**ప్రజాపక్షం/ వరంగల్ :** కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొంది మహిళలు, ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులుపాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో,వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు. శిక్షణ పొందిన వారికి, తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యా దేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, ఎల్డిఎం రాజు, డీఈవో జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజును సన్మానించిన డివిజన్ నాయకులు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిధుల విడుదల చేసినందుకు డివిజన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కానిపర్తి కిరణ్, ఎల్బీసీ వెంకన్న, వీసం సురేందర్‌రెడ్డి, జన్ను రవీందర్, బస్వారి శ్రీనివాస్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ల మధు, గొర్రె కిరణ్, పోతరాజు ప్రభాకర్, కోడెం మురళి, పెద్దమ్మ నర్సింహారాములు, శీలం రమేష్, గారిగ రాజు, పెద్దమ్మ సురేష్, మూల తిరుపతి, బిగుళ్ల సురేష్, సతీష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళి

## కాంగ్రెస్ భవన్‌లో నేతలతో కలిసి వైఎస్ఆర్ జయంతిలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. దశల వారీగా ప్రభుత్వ నగదును జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కేయుసి జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత మూడు నెలల కాలంలో ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనేలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించాడంతో పాటు వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించబడింది. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 311కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 275 కాగా కాజీపేట 111 వరంగల్ 75వున్నాయి. ఈ కార్యక్రమములోట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 1912కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యను తెలపాలి

## డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ సమస్యలను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్‌శాఖ సిబ్బంది సంప్రదించి విద్యుత్ పనులు పూర్తి చేసుకోవాలని భూపాలపల్లి సర్కిల్ సిప్టి ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని చేపడతున్నామని, ఇందులో వంగిన పోల్‌లను, లూజ్ లైన్‌లను సరి చేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు 134, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు 36, మార్చినామని తెలిపారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులు విద్యుత్ ప్రమాదం పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ము ఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం వ్యవసాయ పంప్ సెట్లను వినియోగించినప్పుడు కరెంట్ మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసాదం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధిని సాధించగలం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**జిల్లాలో వయోజనుల అక్షరాస్యతను పెంచే దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,అక్షరాస్యతతో నే అభివృద్ధిని సాధించగలంకమ్యూనిటీ మొబైలైజ్ అధికారి సామల రమేష్‌లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అధ్యక్షతన డిఆర్డిఏ పిడి బాలకృష్ణ సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి వయోజనులను అక్షరాస్యత క్రమము పెంచే దిశగా ప్రతి మండల, గ్రామా ల్లో వయోజనులలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి అందరూ కృషి చేయాలని కోరారు. చదువుకోవాలని కోరిక గల వారికి ఉజ్వల భవిష్యత్తును తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యావకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. పూర్వపు వరంగల్ జిల్లా సార్వత్రిక విద్యాపీఠం కోఆర్డినేటర్ సదానందం మాట్లాడుతూ వయోజనులలో గుర్తించిన నిరక్షరాస్యులను పదో తరగతి, ఇంటర్మీడియట్ లలో ప్రవేశము పొందడానికి వారిని గుర్తించి సంబంధిత మండలంలోని పాఠశాలలో కోఆర్డినేటర్ కు సార్వత్రిక విద్యాపీఠము పదవ తరగతి, ఇంటర్మీడియట్లలో చేర్పించవలసిందిగా వారు కోరినారు. వయోజన విద్య విభాగ కోఆర్డినేటర్ వేణుగోపాల్,జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుసిఆర్పిలుడిఆర్డిఏపీఎంలు,సీసీలు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ వ్యవస్థకు వెన్నెముక

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముకని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ ఇన్స్పెక్టర్‌ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై వ్యాపారాలు.. నడవడానికి ఇబ్బందులు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారాంతపు సంతకు వెళ్లే ప్రధాన రహదారిపై కొందరు చిరు వ్యాపారులు దానికి అడ్డంగా వారి వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో సంతలోకి వెళ్లే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీధిని ప్రశ్నించే ధైర్యం ఎవరు చేయలేక సర్దుకుపోయారే తప్ప ఎదిరించలేని పరిస్థితి, సంబంధిత అధికారులు జోక్యం చేసుకోవాలని వచ్చేవారం ఇలాంటి పరిస్థితిరాకుండాచూడాల్సిన అవసరంఎంతైనాఉందని పలువర్గాల వారి అసహనాన్ని వ్యక్తం చేశారు.

# నేటి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**ప్రజాపక్షం/మరిపెడ:**దేశవ్యాప్తంగా బుధవారం జరుగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ పిలుపునిచ్చారు. మరిపెడలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక శ్రామికులకు కర్షక వర్గానికి, రైతాంగానికి సంబంధించిన 56చట్టాల్లో సమూలంగా ఆమర్పులు తీసుకురావడం జరిగిందనిఅన్నారు. ఏఐటియుసి అధ్యక్షుడు ఎల్లుట్ల నారాయణ, పానుగోతి వెంకన్న, వీరేందర్, సిపిఐ సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్ల కొత్తూరులో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ దొడ్ల కొత్తూరులో వైద్య శిబిరం హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ క్యాంప్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేశారు. 35 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా నలుగురికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షల్లో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది. వారికి తగిన మందులు పంపిణీ చేశారు.హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశాలు సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్‌గా మార్చాలి

## టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, మర్రిపల్లి గూడెం, గుండేడు, కన్నూరు, భీంపల్లి తదితర గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశాలను నిర్వహించి ఉపాధ్యాయ, విద్యారంగ ఉద్యమాల పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటిని సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, వివిధ యజమాన్యాల కింద కొనసాగుతున్న పాఠశాలలు అన్నింటిని ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చి కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20శాతానికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు మాట్లాడుతూ... కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టిపిటిఎఫ్ కమలాపూర్ మండలం అధ్యక్షులు ఉజ్జేతుల రాజు, ప్రధాన కార్యదర్శి లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, గొడిశాల రమేష్, నిగ్గుల బిక్షపతి, అత్తె శ్రీనివాస్, శ్రీరాములు, ప్రసాద్,భద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ స్నేహితుల్ని నమ్మి పెట్టుబడులు పెట్టకండి



**ప్రజాపక్షం/ కమలాపూర్:**సోషల్ మీడియాలో పరిచయమైన వారిని నమ్మి పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని కమలాపూర్ సిఐ హరికృష్ణ ప్రజల కు విజ్ఞప్తి చేశారు. గోల్డ్, ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ అంటూ వాటిలో లక్షల రూపాయలు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి పెట్టుబడులు పెట్టిస్తారని తెలిపారు. అందమైన ప్రొఫైల్స్ చూసి మోసపోవద్దన్నారు. తీయని మాటలు చెప్పి డబ్బులు దోచుకునే కుట్ర, కవ్వించే చాటింగ్ తో ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను పెట్టుబడుల విషయంలో అపరిచితులని నమ్మవద్దని కోరారు. ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో జాగ్రత్త పడితే ఎలాంటి తప్పిదాలు జరగవు అన్నారు.

## వైఎస్ఆర్‌ను ప్రజలు మరువలేరు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ప్రజలు మరువలేరని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోశ్, సోమ రాజశేఖర్‌లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, గంజి ప్రసాద్‌రెడ్డి, నల్లపు రాజు, సోమిరెడ్డి, రామలింగం, కుషాల్, మనోహర్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్లో పుస్తకాల విగ్రహాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూళ్ళ పర్మిషన్లు రద్దు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ ఎం ఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ... కమలాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్, స్టేషనరి వస్తువులు అధిక రేట్లకు అమ్ముతూ విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ చాలా వరకు ప్రైవేట్ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేకుండా ఉన్నటువంటి ఆయా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేకుండాఉన్నటువంటి ఆయా పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డిఎస్ఎ జిల్లా నాయకులు శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం:అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీలో సుమారు రూ.2కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్‌బి ఈఈ స్వరూప, మున్సిపల్ ఏఈ మహిపాల్‌తో కలిసి ఏఎస్‌పీ పండరి చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి చేపట్టనున్న పనులను పరిశీలించారు. అనంతరం వరద నీటి కాలువ పనులను పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండి ప్రజలకు ఆయన మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులకు, మహిళలకు పండ్లు పంపిణి చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా యూత్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, తాజా మాజీ జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), జిల్లా నాయకులు నరేందర్, మహేందర్‌రెడ్డి, రాంమూర్తి, వెంకట్‌రెడ్డి, బుచ్చయ్య, యువరాజ్, భాస్కర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ డైరక్టర్‌లు బాషమియా, రమేష్, సిద్దయ్య, మండల నాయకులు ఇబ్రహీం పాషా, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం పరామర్శించడం సమంజసమేనా?

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**అధికార పార్టీ నేతలకు సానుభూతి కోసం పరామర్శించడం సమంజసమేనా బిజెపి నేత జాడి రామరాజు నేత అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి, గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ నాయకులు పరామర్శించడం మంచిదే కానీ సానుభూతి కొరకు కాకుండా కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి పరామర్శిస్తే బాగుండేదని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్ష నాయకురాలుగా అనేక సమస్యలపైన స్పందించిన నాటి ప్రతిపక్ష నాయకురాలు నేటి అధికార పార్టీ నాయకురాలుగా ప్రతిపక్ష పార్టీ నాయకులు చేసే విమర్శలను తట్టుకోలేక అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు పెట్టించడం వలనే చుక్క రమేష్ మరణించాడని అన్నారు. అదేవిధంగా నాటి నుండి నేటి వరకు సానుభూతి కొరకు చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించడం చూస్తుంటే చంపినోడే సానుభూతి పొందవొచ్చు ననే సాంకేతం ఇచ్చినట్లు ఉన్నదని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన తప్పుడు వాగ్దానాలు నెరవేర్చలేక ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయడం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రికే చెల్లిందన్నారు. నాడు కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వరరావు కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల విధానాల వలనే నిండు గ్రామసభలో గడ్డి మందుతురాగుతూ ఉంటే కాంగ్రెస్ నాయకులు సినిమా చూసినట్లు చూస్తూ వీడియోలు తీసారు కానీ సరైన సమయంలో హాస్పటల్‌కు తీసుకెళ్ళకుండా కాలయాపన చెయడం వలనే నాగేశ్వరరావు చనిపోయారని నేడు గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం మంత్రి అనుచర్ల వలనే మరణించడాని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం:కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎంపీ కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వంపై 8లక్షల కోట్లు అప్పు ఉన్నా కూడా రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకురావాలని 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరక్టర్లు సురేష్‌బాబు, తహశిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, అనిల్‌బాబు, ఆర్‌ఐ బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శిపై దాడిచేసిన వారిని శిక్షించాలి: అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పంచాయితి కార్యదర్శి భూక్య లింగంపై దాడిచేసిన వారిని శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం పంచాయితి కార్యదర్శుల సంఘం తరుపున వాచ్య తండా కార్యదర్శి లింగంపై జరిగిన దాడి గురించి జేసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేసి వెంటనే డీసీపీకి ఫోన్ చేసి పంచాయితి కార్యదర్శిపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితి కార్యదర్శులపై ఎలాంటి దాడులు జరిగినా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్‌కుమార్, శంకర్, రమ్య, మహేందర్, వంశి, రాజేందర్, శ్రీకాంత్, భాస్కర్, కరుణాకర్, మధు, రాజు, సొంటెక్క రాజు, సంతోష్, ఉపేందర్‌పాల్గొన్నారు.

## దళితులను పూజారులుగా నియమించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పవిత్రమైన తొలి ఏకాదశి రోజు శ్రీకాంత్ అనే దళితుడిని సీతారామ ఆంజనేయస్వామి దేవాలయంలోకి రాకుండా అడ్డుకోవడం, గుడికి తాళం వేసి అవమానించడం జరిగిందని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరుశరామ్ అన్నారు. మంగళవారం మెడలో ప్లెకార్డ్స్ వేసుకుని వారు ఆంజేయస్వామి గుడిచుట్టూ తడి బట్టలతో స్నానంతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాజు, శేఖర్, విజయ్, స్వామి, సాగర్, చిరంజీవి, ఆశీర్వాదం, నాగరాజు, శ్రీనివాస్, అజిత్, సాయి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని ఐదవ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిరెడ్డి జనార్ధన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు జనార్ధన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మధుకర్‌రెడ్డి, అభ్యాస్ హైస్కూల్ కరస్పాండెంట్ నరేశ్‌రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మీడియా సంస్థలపై దౌర్జన్యం రాచరికానికి పరాకాష్ట

### రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజాస్వామ్యంలో మీడియా సంస్థలపై దౌర్జన్యం చేస్తే తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ వెంకట్ నారాయణ మాట్లాడుతూ 9 సంవత్సరాల పాటు కుటుంబ నిరంకుశ, కిరాతక, రాజరిక పాలన సాగించి రాష్ట్రాన్ని అన్ని రకాల దోపిడీ చేసుకున్న కేసీఆర్ కుటుంబం దోపిడీ ప్రస్తుతం అనేక దర్యాప్తు సంస్థల ద్వారా నిజాలు ప్రజలకు తెలుస్తున్న సందర్భంలో మీడియాలో వస్తున్న అంశాలను జీర్ణించుకోలేక మీడియా సంస్థలపై దౌర్జన్యం చేయడం కిరాతకం అన్నారు. కుటుంబం చేసిన దోపిడీకి శిక్షలు కుటుంబమే భరించాలి కానీ తెలంగాణ ప్రజల సెంటిమెంటును వాడుకోవడానికి సిగ్గుపడాలని అన్నారు. అనేక రాష్ట్రాల నుండి వ్యాపారస్తులు, ఉద్యోగులు, కార్మికులు దేశమంతటా నివసిస్తున్నారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ , బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, కేరళ లాంటి అనేక రాష్ట్రాల నుండి వ్యాపారాలు ఉద్యోగాలు పరిశ్రమలలో పనిచేస్తున్నారని,మన ఫెడరల్ వ్యవస్థలో భాగంగా అన్ని రాష్ట్రాల వారు అన్ని రాష్ట్రాల్లో నివసించే హక్కు ఉందని, తెలంగాణ కల్వకుంట్ల వారి రాజ్యం కాదని గుర్తుపెట్టుకుంటే మంచిదన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రం సాధించడానికే ఉద్యమ సమయంలో ప్రాంతీయ సమస్యలను ప్రస్తావించడం జరిగిందని, కుటుంబ సభ్యుల రక్షణ కోసం తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకోవడానికి ఆ కుటుంబానికి అర్హత లేదన్నారు. మరోసారి మీడియా సంస్థలపై దుర్భాషలు చేసినా, దాడులు చేసినా తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు కర్షకులు, మహిళలు తీవ్రంగా స్పందిస్తారని కల్వకుంట్ల కుటుంబానికి గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో ఉండు సున్నా ఇచ్చినా మార్పు లేదని ఆవేదన చెందారు. ఒకవేళ మీడియా తప్పుడు రాతలు రాస్తే ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా చర్యలు చేపట్టవచ్చు గాని దాడి చేయడం అరాచకం అవుతుందని అన్నారు.

## పేదలు ఉన్నతంగా ఎదగడానికి చదువే మార్గం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** పేదలు ఉన్నతంగా ఎదగడానికి ఏకైక మార్గం చదువుతోనే సాధ్యమని వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ అశోక్‌నగర్ పాఠశాలలో పిటిఎం సమావేశంలో భాగంగా స్పూర్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమ నిర్వహణ ముఖ్య అతిధులు, ప్రధాన వక్తలు మురళీధరరావు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ నరేష్ రెడ్డి, నర్సంపేట హాజరై విద్యార్థులకు స్పూర్తిదాయక విషయాలను, వారి వారి సందేహాల ద్వారా తెలిపారు. పేద, సామాన్య వర్గాల ప్రజలకు, వారి బిడ్డలకు చదువు ప్రధాన ఆయుధమని, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాలు సారంగపాణి, సరస్వతి, రాజేందర్, బాలాజి, రాజు, సురేందర్, ప్రభాకర్, నిర్మలాదేవి, సుభద్ర, వెంకటలక్ష్మి ,ఏకాంబరం,తదితరులుపాల్గొన్నారు.

## మహిళల కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మహిళల కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్ష నిర్వహిస్తామని మహిళలకు ఎనిమిది రకాల వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. డయాబెటిస్, రక్తపోటు, రక్తహీనత ఇతర సాధారణ పరీక్షలు అలాగే ఓరల్ సర్వైకల్, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు కూడా చేస్తారని, థైరాయిడ్ టెస్టులు చేయడం జరుగుతుందని సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి వాటికి తగిన విధంగా మందులు అందజేస్తారని, మూత్రకోశ, పెల్విక్, నెలసరి సమస్యలపై పరీక్షలు , వైద్యం అందజేస్తారని, ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్ ఉండడం వలన మహిళలకు ఎక్కువ వైద్య సేవలు అందుతాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని హేమలత, సబిత, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, హెల్త్ సూపర్‌వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, డెమో అనిల్ కుమార్, నాగరాజు, ఏఎన్ఎంలు కనకలక్ష్మి , మేరీ, జ్యోతి, భార్గవి, విజయారాణి, రమ, ఆశాలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా డిఆర్‌డిఏసెర్ప్ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇంది రా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాలకు ఆర్థిక సాధికార సాధించే దిశగా వారికి అవగాహన కల్పించారు. గ్రూప్‌లో లేని సభ్యులను సంఘాలలో చేర్పించడం వృద్ధులు కిషోర బాలికలతో సంఘాలు చేయడం గత సంవత్సరంలో సాధించిన ఆర్థిక ప్రగతి ఈ సంవత్సరం సాధించాల్సిన లక్ష్యాలను ఈ సమావేశంలో నిర్ధేశించుకున్నారు.అడిషనల్ డిఆర్‌డిఓ గొట్టే శ్రీనివాస్, ఏపిఎం సతీష్, ఎం ఎస్ ప్రెసిడెంట్ పద్మ, సిసిలు అన్ని గ్రామ సం ఘాలపాలక వర్గంసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చుక్క రమేష్ మృతికి మంత్రి సీతక్కనే కారణం

### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ములుగు జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** చుక్క రమేష్ మృతికి మంత్రి సీతక్కనే కారణమని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ములుగు జడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రమేష్ అనే వ్యక్తి మరణానికి మంత్రి సీతక్కనే కారణమన్నారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు కాంగ్రెస్ నాయకుల వేధింపులే కారణమన్నారు. చుక్క రమేష్, కుమ్మరి ఆగయ్య కుటుంబాలను సీతక్క పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి కారణం బిఆర్ఎస్ పార్టీనేనన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఇందిరమ్మ ఇళ్లలో అనర్హులకు ఇళ్లు ఇస్తున్నారని, మంగపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంత్రిని నిలదీస్తుంటే పోలీసులు అడ్డుపడ్డారన్నారు. రూ.50వేలు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్త బహిరంగంగా చెప్పాడన్నారు. మేము ఆరోపణలు చేస్తున్నామన్న మంత్రి మరి వాళ్ళ కార్యకర్తలు నిలదీతకు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, తుమ్మ మల్లారెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, కవ్వంపల్లి బాబు, గండి కుమార్, ఇరుప విజయ, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీను, గజ్జి నగేష్, అజ్మీర యశ్వంత్, కవ్వంపల్లి రాజు, దేవర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 17న జరిగే రైలు రోకోను విజయవంతం చేయాలి

### రైల్ రోకో గోడ పత్రిక ఆవిష్కరణ

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరీష్ రెడ్డి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈనెల 17న బీసీ బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించే రైలు రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే రైల్ రోకో పోస్టర్ ను ఢిల్లీ లో రైలు రోకో పోస్టర్ ని కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 బీసీ బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించే రైల్ రోకో కార్యక్రమంలో జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హరీష్ రెడ్డి కోరారు.

## పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,బ్యాడ్జిల ప్రదానం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం హెచ్ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మారబోయిన అనిత రాజుగౌడ్ దంపతులు విద్యార్థులకు 7 వేల రూపాయల విలువ చేసే 85 జతల టై, బెల్ట్స్, బ్యాడ్జ్ లు బహుకరించారు. మారబోయిన రాజు గౌడ్ పీచర పాఠశాల పూర్వ విద్యార్థి కాగా ప్రస్తుతం షైన్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని టై, బెల్ట్ లు, బ్యాడ్జిలు బహుకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు .

## అంగన్‌వాడీ, బందెల దొడ్డి స్థలం కబ్జా

### భూ కబ్జా పై కలెక్టర్, తహసీల్దార్ కి ఫిర్యాదు

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామంలో అంగన్వాడీ, బందెల దొడ్డి స్థలాన్ని ఆ గ్రామానికి చెందిన వ్యక్తి మండలం లో పేరు మోసిన వ్యక్తి కబ్జా చేసినట్లు సంబందిత అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్, గ్రామస్తులు తహసీల్దార్ కి మంగళవారం ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ రాజకీయ బలం అండతో ప్రభుత్వ భవనాలకు చెందిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నట్లు, ఆక్రమణ విషయం పై అంగన్వాడీ సూపర్వైజర్, గ్రామస్తులు నిలదీయగా,గతంలో ఆ స్థలాన్ని నేను దానం ఇచ్చానని, అందుకే మరల తీసుకుంటున్నట్లుగా, ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి అంటూ సమాధానం ఇచ్చారని, కబ్జాదారుడి నుండి అంగన్వాడి భవన స్థలాన్ని కాపాడాలని అధికారులను కోరారు. భూ కబ్జా విషయంపై కలెక్టర్ పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్ అంజమ్మ, టీచర్ విజయ నిర్మల, గ్రామస్తులు దొంగల సత్యనారాయణ, వనపర్తి దేవయ్య, దాసరి మురారి, శ్రీకాంత్, నరెడ్ల రమేష్, గడ్డం సత్యం పాల్గొన్నారు.

## రైతు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

### కాళేశ్వరం ఎఇఒ పుష్పలత



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలోని రైతు వేదిక వద్ద మంగళవారం కాళేశ్వరం ఏఈఓ పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రైతు రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమంలో కాళేశ్వరం క్లస్టర్ పరిధిలోని గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నట్లు ఏఈఓ పుష్పలత తెలిపారు. రైతులకు సంబంధించిన ఆధార్ కార్డుతో అనుసంధానించి రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు చేసినట్లు ఈ సందర్భంగా పుష్పలత వివరించారు. ఇంకా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మిగిలిన రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అధిక సాంద్రత పత్తి సాగు విధానం అనే అంశంపై పలు సలహాలు,సూచనలు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## అయిపెల్లిలో శీత్లా భవాని పండగ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** శీతల భవాని గిరిజనుల ఆరాధ్య దేవుడుగా చేసుకునే సీట్ల భవాని పండగ ప్రతి సంవత్సరం జులై మాసంలో గిరిజన లంబాడాల ఆరాధ్య దేవునిగా చూసుకొని మంగళవారం ఖానాపూర్ మండలంలోని అయినపెల్లి గ్రామంలో డిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, గ్రామ పెద్దలు గుగులోతు రామోజీ, గూగుల్ నిమ్మ నాయక్, బాలు నాయక్, బూక్య సోమ్లానాయక్, శ్రీను నాయక్, మహిళా సోదరీమణులు పాల్గొని సీట్ల భవాని పూజ దాటుడు పండగ పూజలు చేశారు.



## ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో అందించే విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో ఎంఈఓ బుచ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో డీఈఓ మాట్లాడారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ విద్యను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రయివేట్ పాఠశాల మోజులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, ప్రధానోపాధ్యాయులు సురేశ్, ఉపాధ్యాయ బృంధం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ఫోటో. 8ఎస్‌పిటి02 ఫోటో.

## బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో అకారణంగా దళితులపై దాడి చేసిన బాధ్యులపై పోలీసులు వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ అన్నారు. మంగళవారం ఆయన బాధిత వ్యక్తులను పరామర్శించి విలేకరులతో మాట్లాడారు. కులం పేరుతో దూషించడమే కాకుండా మాదిగల ఆత్మగౌరవాన్ని కించపరిచేవిధంగా మాట్లాడిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని అన్నారు. జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎస్పీకి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క వినోద్ మాదిగ, మండల దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ పంటలపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/మనోహరాబాద్:ఫామ్ ఆయిల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ రైతులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఫామ్ ఆయిల్ పంటల ద్వారా అధిక లాభాలు వచ్చే అవకాశం ఉన్నాయని తెలిపారు. వాటి గురించి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో యాదగిరి, ఏఈఓ నరేందర్ గౌడ్, వ్యవసాయ సిబ్బంది, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమత్ రావు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ శుభం గార్డెన్స్ లో ఘనంగా ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు సీఎంఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనం గా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నా యకులు చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని కళ్ళకల్ గ్రామ శివారులో గల ప్రియదర్శ ని హోటల్ దగ్గర సీఎంఆర్ అభిమానులు, మైనంపల్లి హనుమంతరావు, మహిపాల్ రెడ్డిలకు గజమాలతో ఘనంగా సన్మానించారు. వందలాది మంది యువకులతో సుమారు 200 కార్లు, 300 బైకులతో భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి కళ్ళకల్ బంగారమ్మ దేవాలయంలో, మనోహరాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయంలో వేద పండితులచే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిని రెడ్డి లు హాజరై కేక్ కట్ చేయించి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావేరి వెంకట్ రెడ్డి, ఉమ్మడి మండలాల అధ్యక్షులు మల్లా రెడ్డి, భాస్కర్ రెడ్డిలు, పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, మాజీ సర్పంచులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కర్రె నాగభూషణం ముదిరాజ్, నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్, మన్నె ధర్మేందర్, నరేన్ రెడ్డి, శ్రీహరి గౌడ్ లతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు ...

### సిఐ రేణుక రెడ్డి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుస్తుందని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పదవ రగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మంగళవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి నడవడితో క్రమశిక్షణతో, చదువులు అభ్యసించాలని గురువులు బోధించిన వాటిని చక్కగా అర్థం చేసుకుని ఇష్టంగా చదవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ శిక్షణ తరగతుల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజనల్ ద్వారా నగదు పురస్కారంతోపాటు వారి తల్లిదండ్రుల సమక్షంలో జ్ఞాపిక, శాలువాతో విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజినల్ కార్యదర్శి నరసింహారెడ్డి, డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ కే.నర్సింహులు, సర్వేస్ కోఆర్డినేటర్ దేవల్ల రమేష్, ఎంఈఓ ధనుంజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

### మొదటటి విడతలోనే నిర్మాణాలు ముమ్మరంగా చేయాలి కలెక్టర్ రాహుల్
### పరిశుద్ధంలో నిర్లక్ష్యం వహించోద్దని కార్యదర్శి పై కలెక్టర్ రాహుల్ ఆగ్రహం







**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిధిలోని సిందోల్ లింగంపల్లి తాటిపల్లి అయా గ్రామాల నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు లబ్ధిదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు నిబంధన ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు విడతల వారీగా డబ్బులు అకౌంట్ లోనే జమవుతాయని మధ్య వర్తుల ప్రమేయం ఉండదు అన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కార్యదర్శులకు సూచించారు డెంగ్యూ మలేరియా జ్వరాలు వస్తాయని కలెక్టర్ సూచించారు పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలని అన్నారు ఇంట్లో ఇంటి పరిసరాల్లో నీటి గుంతలను పూడ్చుకోవాలని నీటిని నిల్వలు వల్ల దోమలు క్రిములు పెరిగి అనారోగ్యాల కారణమవుతాయని అన్నారు పరిశుద్ధంలో నిర్లక్ష్యం వహించోద్దని గ్రామ పరిసరాల్లో శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కార్యదర్శులకు సూచించారు

**పిల్లలు బడిలోనే ఉండాలి....**

చదువుకునే టైంలో పిల్లలను బడిలోనే ఉంచాలని ఇతర పనుల్లోకి తీసుకెళ్లద్దని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు టి లింగంపల్లి సిందోల్ పాఠశాలలో తో పాటు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు విద్యార్థుల సంఖ్య పెరగాలని పాఠ్యపుస్తకాలు బుక్స్ దుస్తులు వెంటనే పంపిణీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు ఆహారం అందించాలని అంగన్వాడిలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి ఆర్ఐ ఫిరోజ్ ఏపీవో జగన్మోహన్ హౌసింగ్ ప్రియ ఈసీ జగదీశ్వర్ ప ఎ అశోక్ విజయ్ గ్రామ కార్యదర్శిలు మండల కాంగ్రెస్ పార్టీ అధక్షుడు దిగంబరావ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభావంతులుగా ఎదగడానికి తల్లిదండ్రుల సహకారం అవసరం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావడానికి, ప్రతిభావంతులుగా ఎదగడానికి, క్రమశిక్షణతో నడుచుకోవడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరం అని తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో రాంపూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమన్వయంతో ప్రయత్నించాలని కోరారు. విద్యార్థులకు ఇంటిలో ఒక ప్రదేశంలో చదువుకునే వాతావరణాన్ని సృష్టించే విధంగా, కుర్చీ, పుస్తకాలు, మంచి వెలుతురు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, తల్లిదండ్రులు రాజు, యాదగిరి, వెంకటస్వామి, బాలరాజు, సృజన, కళ్యాణి, లత, బాలరాజవ్వ, షబానా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం

### లీల గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన గుర్రం మల్లేశం గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా మరణించారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించిన లీలా గ్రూప్ సభ్యుడు జెట్ చెరువు తండా నివాసి రాజు నాయక్ ఇట్టి సమాచారాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా స్పందించి మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ సభ్యులు అన్నగారి సహాయము చూసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ పేదరిక కుటుంబాలకు మీరు చేసే సహాయం చాలా గొప్పది ఇలాంటి ఆలోచన రావడమే చాలా గొప్ప విషయం అన్నారు. మాలాంటి పేద కుటుంబాలకు మీరు అందించే సహాయం వారికి ఎంతో మేలు చేకూరుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, నజీరుద్దీన్, ప్రసాద్, గ్రామస్తులు యువకులు లీల గ్రూప్ సభ్యులు బాబు నాయక్, సురేష్ నాయక్, బాలకృష్ణ, రతన్ సింగ్, తారాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థి ఏం.వర్షిత్ నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు ర్యాంకు సాధించి సెకండ్ లిస్ట్లలో నవోదయపాఠశాలలో ఆరవ తరగతికి ఎంపికయ్యారు. మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన మధునాల లింగం, కవిత దంపతుల కుమారుడు వర్షిత్ . నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు శ్రీవిద్య పాఠశాలలో చదువుకున్నారు. గతంలో వీరి పెద్ద కుమారుడు శశాంక్ నవోదయ పరీక్షలు ర్యాంకు సాధించి సీటు సంపాదించాడు.. ఇద్దరు కూడా శ్రీ విద్య పాఠశాల విద్యార్థులే, అన్న బాటలోనే తమ్ముడు అన్నట్లుగా సీట్లు సాధించారు. వీరి ఎంపికకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులకు. శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్, కరెస్పాండెంట్ నిట్టలక్ష్మప్ప, సుమన్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకే కుటుంబం నుండి రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నవోదయ సీట్ సాధించడంతో కుర్తివాడ గ్రామస్తులు తో పాటు పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-ఆత్మకమిటీ చేర్మేన్‌వై ప్రభు

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల పరిధి లోని శివన్న గూడెంలో మంగళవారం ఇంది రమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆత్మకమిటీ చేర్మేన్ వై ,ప్రభు మాట్లాడుతూ అర్హులైన ఇల్లు లేని పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్తయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కొండాపూర్ మాజీ ఎంపిటీసీ నర్సిం హారెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రసన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, గ్రామ స్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎంపిడిఓ



**ప్రజాపక్షం/కొండాపూర్ :** మండల పరిధి లోని గోపులారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అర్హులైన లబ్దిదారులందరికి కొండాపూర్ ఎం.పి.డి.ఓ సత్తయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు కొండాపూర్ మాజీ ఎం.పి.టీ.సీ నరసింహా రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమీషన్ మెంబర్ డి ప్రేమానందంలు కలిసి లబ్దిదారులకు మం జూరు పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్థు లు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి..

-ఎస్ఐ బి.సౌజన్య

**ప్రజాపక్షం/బెజ్జంకి:** వాహన దారులు రోడ్డు భద్రత నియమాలను తప్పని సరిగా పాటించాలని స్థానిక ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్‌లో మండ లంలోని ఆటో యూనియన్ నాయకులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపరాదని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తగు సూచనలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై సాంస్కృతిక కళాకారులతో అవగాహన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్ద న్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశు భ్రత, పాటుపడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని ప్రయివేటు బడు లకు పంపి అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ సంక్షేమ పథ కాలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల కృష్ణ, ఆస రామా రావు, బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య, సిద్ధులు, తుమ్మల, ఎల్లయ్య, సందుర్ల శేఖర్, టెక్మాల్ విజయలక్ష్మి, మాధవి, బండారు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల వితరణ



**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండలం నాగసముద్రాల పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు సుంకరపల్లి చంద్రశేఖర్, మండల విద్యాధికారి ఆర్ పద్మయ్య ఆధ్వర్యంలో చింతలపల్లి ప్రభాకర్‌రెడ్డి, చింతల పల్లి రాజిరెడ్డిల నాన్నగారైన కీస్తుశేషులు చింతలపల్లి మల్లా రెడ్డి, శాంతమ్మల జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యా ర్థులందరికి సుమారు 20 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మల్లారెడ్డి మనవరాళ్లు దివ్య, రస్మితలు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, ఉన్న ఊరికి చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సునీత, రజిని, ఏపిపిసి చైర్మన్, గ్రామస్తులు, పెరిక రామ చంద్రం, దాతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## మహిళలందరినీ కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఏ.పి.ఎం. దేవేందర్

**ప్రజాపక్షం/హత్నూర :** మహిళలందరిని కోటిశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిఎం దేవేందర్ అన్నారు. మంగళవారం హత్నూర మండలసమాఖ్య ఆధ్వ ర్యంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపు కున్నారు. ఈ సంబరాలలో మండల సమాఖ్య సంఘాల అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ముందుగా మహిళలందరూ మండల మహిళ సమాఖ్య కార్యాలయం ముందు రంగు రంగుల ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏపిఎం దేవేందర్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరానికి సాదించబోయే అంశాలపై ప్రణాళికను ఏర్పాటు చేసుకు న్నారు. మహిళా సంఘాల్లో లేనట్టి వంటి మహిళలను మహిళా సంఘాలలో వారి పేర్లను నమోదు చేయాల న్నారు. గ్రామాల్లో ఉన్న 60 సంవత్సరాలు నిండిన వృద్దుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల సమాఖ్య ఆద్వర్యంలో బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు పెట్టించి ఆదాయం వచ్చే విదంగా చూడాలన్నారు. మహిళ లను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అద్యక్షురాలు కార్యద ర్శులు సీసీలు మహేశ్ కృష్ణయ్య,నాగరాణి, పద్మ వేణి కల్పన సావిత్రి అకౌంటెంట్ నాగమణి ,అన్ని గ్రామాల సంఘాల అద్యక్షురాలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవ వేడుకలు..

* మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** రైతులు ఆర్థికంగా ఎదుగటా నికి సహకార సంఘాలు అండగా నిలుస్తాయని మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవాన్ని పురస్క రించుకొని సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని పిఎసి ఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ చింతల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జెండాను ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పిఎసిఎస్ ద్వారా తక్కువ వడ్డీకే రైతులకు వ్యవసాయ రుణాలను పెద్ద మొత్తంలో అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే సబ్సిడీలో




ఎరువుల బస్తాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ డైరెక్టర్‌లు,రైతులు తదితరులు పాల్గో న్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

ఎస్ఐ బి.సౌజన్య



**ప్రజాపక్షం/బెజ్జంకి:** నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని ఎస్ఐ బోయిని సౌజన్య సూచిం చారు.మంగళవారం మండల పరిధిలోని గుండారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన సదస్సును కల్పించారు.ఈ సంధ ర్భంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండా లని,డ్రగ్స్,మత్తు పదార్థాలు వాటి వలన కలిగే అన ర్థాలు,మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు షీ టీంలు,ఈవి టీజింగ్‌లు,ర్యాగింగ్‌లు వాటి ద్వారా రక్షణ పొందే విధ నాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు.ఎవరైన మహిళలను వేధింపులకు గురి చేస్తు అవహే ళనగా మాట్లాడితే తక్షనమే డయల్ 100 లేద సిద్దిపేట షీ టీమ్ 8712667434 కు సమాచారం అందించాలని తెలి పారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ బృందం,ఏఎస్ఐ శంకర్ రావు,సిబ్బంది మహమ్మద్ బాగ్,మహిళ కానిస్టే బుల్ మమత,శిరీష,ప్రవీణ్,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన సొంతింటి కల



**ప్రజాపక్షం/కొండాపూర్ :** ఇల్లు లేని పేదల సొంతింటి కల కాం గ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఆత్మ కమిటీ చైర్మేన్ వై ప్రభు అన్నా రు. రాష్టంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంది రమ్మ ఇండ్లను ఇస్తున్న నేపథ్యంలో మంగళవార ం మండల పరి దిలోని మన్సాన్ పల్లి గ్రామంలో అర్హులైన ఇల్లు లేని పేదలను గుర్తించి వారి స్థలాలల్లో భూమి పూజ చేసి ముగ్గు పోసి శంకుస్థా పన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్దిదారులకు మం జూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వైప్రభు ,మాజీ ఎంపిటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఎం నరసింహ రెడ్డి ఎంపిడిఓ సత్తయ్య పంచాయతీ కార్య దర్శి నవీన్ మాజీ సర్పంచ్ నర్సింలు ఇందిరమ్మ, ఇండ్ల లబ్దిదా రులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వైద్య శాఖలో ఇద్దరు ఉన్నత అధికారుల బదిలీ

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా వైద్య శాఖలో ఇద్దరు ఉన్నతాధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్ర భుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ గా డాక్టర్ డీ.వీ మురళీ కృష్ణ బాద్యతలు తీసుకోనున్నారు. వరంగల్ ఎంజీఎం పీడియట్రిక్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న మురళీ కృష్ణ తాజాగా బది లీపై సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ఇక్కడికి రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ జిల్లా ఆసుపత్రి ఇంచార్జ్ సూప రింటెండెంట్ గా విధులు నిర్వహించిన డాక్టర్ అనిల్ కుమార్ సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలోనే తన సేవలు కొనసాగిస్తారు.

మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ప్రకాష్‌రావు

సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జీ.ప్రకాష్‌రావు బదిలీపై రానున్నారు. హైదరాబాద్ గాంధీ మెడి కల్ కళాశాలోని న్యూరో సర్జరీ విభాగం ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఈయన తాజాగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై ఇక్కడ బాద్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇంచార్జీ ప్రిన్సిపల్ గా ఉన్న సుధా మాధురి సంగారెడ్డి మెడికల్ కళాశాల లోనే మైక్రో బయాలజీ విభాగం హెచ్వోడీగా విధులు నిర్వహించ నున్నారు. ఈమె 2023 నుంచి ఇప్పటి వరకు ఇన్చార్జీ ప్రిన్సిపా ల్‌గా విధులు నిర్వహించారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు పుస్తకాలు

-గొప్ప మనసు చాటుకున్న తహసీల్దార్ అశోక్

**ప్రజాపక్షం/కొండాపూర్ :** సొంత ఖర్చులతో విద్యార్థులకు పుస్త కాలు విద్యార్థుల చదువుకు ఉపయోగపడే వివిధ రకాల సామా గ్రిని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ విద్యార్థులకు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు వారి చదువులకు ఉపయోగ పడే పుస్తకాలను వివిధ రకాల సామాగ్రిని అందించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మమేకమై వారి యొక్క విద్యాభ్యాసం వివ రాలను ,మద్యాహ్నం భోజన తదితర విషయాలను ఉపాధ్యాయు లని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లా డుతూ క్రమ శిక్షణ పట్టుదల అనేవి విద్యార్థులకు చాలా అవసర మని భక్తి శ్రద్దలతో చదుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థు లకు సూచించారు. చదువుతో పాటు ఆట పాటలను నేర్చుకోవాల న్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదుకోవాలని ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలియజే సారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,పాఠశాల ఉపాధ్యాయులు వెంకయ్య, రామకృష్ణ అనిల్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట నూతన ట్రాఫిక్ ఎస్ఐగా విజయ్‌భాస్కర్..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట నూతన ట్రాఫిక్ ఎస్ఐ గా విజయ్‌భాస్కర్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ బి అనురాధను మర్యాద పూర్వకంగా ఎస్ఐ విజయ్‌బాస్కర్ కలిసి పూలమొక్కను అందజేశారు. సిపి డాక్టర్ అనురాధ ఆయనను అభినందించి,అనంతరం మాట్లాడుతూ ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ విధులు నిర్వర్తించాలని సూచించారు. వాహనదారులకు,ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

## రుస్తుం ఆధ్వర్యంలో చిత్రకళ పోటీలు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ ఆధ్వర్యంలో డ్రాయింగ్, పెయింటింగ్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నామని నహీం రుస్తుం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ నుండి పిజి చదివే విద్యార్థులు అర్హులని, డ్రాయింగ్ సీట్‌లో అడ్డం 11,నిలువు15 ఇంచులతో లాండ్‌స్కేఫ్,బస్‌స్టాండ్‌లలో ఒక టాఫిక్‌ను ఎంచుకొని ఎక్రిలిక్ కలర్స్‌తో పెయింటింగ్‌లు చేసి ఈ నెల 13వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 9441457619ను సంప్రదించగలరు.

## కార్మికుల కోసం స్వచ్ఛందంగా బంద్ పాటించాలి

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్

**ప్రజాపక్షం/హనుమకొండ :** సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం స్వచ్ఛందంగా బంద్ పాటించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని కార్మిక సంఘాల నాయకులతో కలిసి యన మీడియాతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యాపార సముదాయాలు ఇతర కార్యకలాపాలు బుధవారం స్వచ్ఛందంగా బంద్ ను పాటించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్టీయూ యూనియన్



ఇంజాల మల్లేశం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, అధ్యక్షులు టి ఉప్పలయ్య, మా తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి అప్పారావు, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుసుమ శ్యామ్ కుమార్, బిఆర్‌టియు నాయకులు మహేందర్ తదతరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడమే

### ఎపిఎం లక్ష్మి దుర్గ

**ప్రజాపక్షం/వాజేడు:** ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలను గ్రామీణ మహిళలను బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి ఉద్దేశమని మండల ఏపిఎం లక్ష్మీ దుర్గ అన్నారు. వాజేడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను వాజేడు మండల సమైక్య అధ్యక్షురాలు కుర్సం నాగలక్ష్మి అధ్యక్షతన మంగళవారం సంబరాలు నిర్వహించారు. లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి ద్వారా సంఘాలను బలోపేతం చేయడం, మహిళను ఆర్థికంగా ఎదిగేలా చేయడం, వ్యవసాయ ఆధారిత జీవనోపాదులు కల్పించడం, మానవాభివృద్ధి సామాజిక అంశాలు, విజయం సాధించిన మహిళల గుర్తింపు ఉత్తమ కార్యక్రమాల పై మహిళా సంఘ సభ్యులకు వివరించారు. అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళిక ద్వారా 50 లక్షలతో చిల్లీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం, 540 మంది



మహిళలతో 54 కొత్త సంఘాలు ఏర్పాటు చేసే విధంగా లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. 540 సంఘాలకు 10 కోట్ల బ్యాంక్ రుణాలు ఇప్పించి చిన్న మీడియం వ్యాపారాలకు ఎదిగేలా చేయడం, 300 మందికి మూడు కోట్ల రుణాలు ఇప్పిస్తూ చిన్న ఆహార శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి సంఘం లో ఉన్న ప్రతి మహిళ ను ఇన్స్పిరేషన్ చేసే విధంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది మల్లాచారి, శంకరమ్మ, పి.సత్యనారాయణ, అకౌంటెంట్ గంగాభవాని, వివోలు, 41 గ్రామ సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## మూడు టీములతో భూభారతి దరఖాస్తుల పరిశీలన

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ప్రజా పాలన భూభారతి గ్రామసభలు నిర్వహించింది ఆ సభల్లో ప్రజలు వారి వారి భూ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అధికారులు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మూడు టీములుగా ఉన్నతాధికారులు ఏర్పడి గ్రామాల్లోకి వెళ్లి గ్రామాల్లో భూభారతిలో ఇచ్చిన దరఖాస్తులను వాటికి సంబంధించిన హక్కు పాత్రలను



సేకరించి ఉన్నతాధికారులకు నివేదించ నున్నట్లు అధికారులు తెలిపారు. ఈ టీములు వారి వెసులుబాటును బట్టి ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు ఆయా గ్రామాల్లో ముందురోజు సమాచారం ఇచ్చి ఆ గ్రామాలను సందర్శించి రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనునట్టు తహాసిల్దార్ వేముల రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పాలకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ జ్యోత్స్న నవీన తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తుదారులు గ్రామాల్లోకి టీం అధికారులు వచ్చినప్పుడు సంబంధిత పత్రాలను చూపించి వారికి సహకరించాలని తహసిల్దార్ వేముల రాజకుమార్ తెలిపారు.

## మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

### కేక్ కట్ చేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/గణపురం:** మంగళవారం దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా గణపురం మండల కేందర్రంలోని పిఏసిఎస్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ జయంతి వేడుకకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ, రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత,అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన నాయకుడు, రైతు బంధువుగా,ప్రజల ఆశయ నాయకుడిగా చిరస్మరణీయుడైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ముఖ్యమంత్రిగా అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయని వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజాపాలన సాగిస్తున్నామని అన్నారు. పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజా సంక్షేమమే విధానంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవే



శపెట్టి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. అనంతరం గణపురం మండల కేంద్రం లోని సొసైటీ ప్రాంగణంలో పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మొక్కను నాటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించిన వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంల కొనసాగించాలని ఎమ్మెల్యే జిఎస్ఆర్ పిలుపునిచ్చారు. పచ్చదనం పెరుగుతే ప్రాణ వాయువు పెరుగుతుంది. గ్రామాల్లో జీవన ప్రమాణాలు జరుగుతాయి. అందుకే ప్రతి ఒక్కరు ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.



## తహసిల్దార్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థుల వేడుకోలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాసిల్దార్ విద్యార్థులకు విద్యతో పాటు వారి జీవితం సాధించాల్సిన అంశాలపై సూచనలు సలహాలు చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో ఆటలాడుకోవడానికి సరైన స్థలం లేదని అలాగే పాఠశాలకు వచ్చే దారిలో మూలమలుపులో ప్రమాదకరంగా వ్యవసాయ భావి ఉందని దీంతో మేము ప్రతినిత్యం భయం భయంగా పాఠశాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తహాసిల్దార్ రాజకుమార్ దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. స్పందించిన తహసిల్దార్ వేముల రాజకుమార్ మీ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఘనంగా ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్‌ఏకడియం శ్రీహరి 74వ జన్మదిన వేడుకలను మంగళవారం వేలేరు మండల కాంగ్రేస్ పార్టీ నా యకులు కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ కడియం శ్రీహరి నిండు నూరేల్లు ఆయురారోగ్యాలతో తులతూగుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా చేయడంతోపాటు వేలేరు మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.

## ఘనంగా సీత్లా పండుగ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గిరిజనుల సాంప్రదాయ పండుగ సీత్ల పడమటి తండాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పశువులు, ప్రజలందరు క్షేమంగా ఉండాలని, గిరిజన, బంజారా ప్రజలు ప్రతి ఏటా నిర్వహించే సాంప్రదాయ పండుగ జరుపుకోవడం జరుగుతుంది. అనంతరం కొడకండ్ల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ స్థానిక ప్రభుత్వ కాలేజీలోని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం వల్ల చట్ట ప్రకారం శిక్షలు అనుభవించాల్సి ఉంటుందన్నారు. ర్యాగింగ్‌కి గురవుతున్నవారు కాలేజీ లెక్చరర్స్‌కి గానీ, పోలీసులకు, జిల్లా న్యాయసేవ అదికారి సంస్థ దృష్టికి తీసుకొస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కి బానిసలు కాకుండా బాగా చదివి జీవితంలో గొప్ప స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ శేఖర్, అప్జల్, జితేంద్ర, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ అందజేత

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో మంగళవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోనేటి నరసయ్య దాదాపు 30 మంది విద్యార్థులకు షూస్‌ను బహుమతిగా అందించడం జరిగింది. అనంతరం కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేందర్ దాత కోనేటి నరసయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉపేంద్ర, ఉపాధ్యాయులు ఖీమా, కృష్ణ, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహశిల్దార్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు తమ బాద్యతలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎస్ శేషగిరి రావు, పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, ఆర్‌ఐలు చంద్రమోహన్, సంధ్యారాణి, సర్వేయర్ వీరస్వామి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అడ్మిషన్ కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ జి సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన ఎస్టీ, గిరిజన బాలికలకు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు కాలేజీలో ఈనెల 11, 12వ తేదీలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థినీలందరికీ అన్ని ఉచిత వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపల్ సంధ్యారాణి నెం. 95538 60492ను సంప్రదించాలన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలో కాంగ్రే స్ పార్టీ యువజన అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజ బాబు,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీ ఎంపిపి రాణీ బాయి రామారావు,మాజీ ఎంపిటీసీ ఆకుతోట సుదాకర్,నాయకులు వామనవ రావు,ఎరవెల్లి విలాస్ రావు,దేవస్థాన డైరెక్టర్ పద్మ,తడకల జగదీష్,సంతోష్,రాఘవేంద్ర,కడార్ల నాగ రాజు,చక్రధర్,పోత రామకృష్ణ,తిరుపతి రెడ్డి శంకర్, బాపు,అబ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్న పేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎంసీ కృష్ణమాచార్యులు, పట్టణ అధ్యక్షులు రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్, మల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అప్రోజ్, కోటేశ్వర్, నర్సయ్య, సుదర్శన్‌రెడ్డి, ఉస్మాన్, నరసింహమూర్తి, యాకూబ్, రఫిక్, మహిముద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం–జనగామ రూరల్ :** జనగామలోని వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమాని బొడుడ ప్రవీన్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేయడంతో పాటు పలువురికి పలుకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాసారపు కరుణాకర్, జేరిపోతుల శ్యామ్,తాండ్ర నవీన్, గణిపాక గణేష్, ఎర్రవెల్లి సుధాకర్, అజయ్, పసుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకుర్తి:** టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అద్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, జలగం కుమార్, గోనె మహేందర్‌రెడ్డి, సోమేశ్వర్, నాగయ్య, భార్గవ్, బి భాస్కర్, లావుడియ భాస్కర్, హరీష్, యాకాంతరావు, మదార్, సుధాకర్, రమేష్, వెంకన్న, శ్రీనివాస్, సునీల్, నాగరాజు, ఎల్లయ్య, ఆదినారాయణ, లలిత, యాక సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నర్సంపేట నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శులు నూనె పద్మ, తక్కళ్లపెల్లి ఉమా, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, నాడెం నాగేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్లు పేరం బాబు రావు, కొయ్యడి సంపత్ గౌడ్, గండి గిరి గౌడ్, వార్డుల ఇన్‌చార్జ్లు రమేష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, పెద్దపల్లి శ్రీనివాస్, కోల చరణ్ గౌడ్, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గద్ద జ్యోతి, పట్టణ మహిళా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి దేశి లక్ష్మి, బైరి మురళి, దండెం రతన్ కుమార్, ఎస్కే ఖాజాబీ, వేల్పుల శ్రీలత, పట్టణ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, నాగెల్లి సారంగం గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్, సామల ప్రశాంత్, వరంగంటి సాయి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు..

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలోని వైఎస్సార్ స్మార్ట్ గార్డెన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య బీమా, ఫీజు రీయింబర్స్ మెంట్ మొదలగు పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. ఈకార్యక్రమంలో నాయకులు, అభిమానాలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వమంగళగా భద్రకాళి అమ్మవారు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదమూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0500లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కా క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని మాత్రా గాను షోడశీ క్రమాన్నీ అనుసరించి జ్ఞానశక్తిని సర్వమంగళ గాను అలంకరించి పూజలు జరిపారు. గురువారం రోజున ఉదయం తొమిది నుండి మాత్రమే భక్తులకు శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంభరీ విశ్వరూప దర్శనం ప్రారంభమై రాత్రి వరకు ఉండును. ఈ సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకొని చేయవలసిన భద్రతా ఏర్పాట్లు ప్రభుత్వ శాఖల నుండి జరుపబడ్డాయి. ఈ రోజు శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 10 వేలమంది భక్తులు అమ్మవారికి కూరగాయలు సమర్పించుటకు వరంగల్ ఓసిటీ నుండి భద్రకాళి దేవాలయము వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, దేవాలయ ధర్మకర్తలు తనుపునూరి వీరస, మోతుకూరి మయూరిరామేశ్వర్ రావు, నార్ల సుగుణ, తొగరు క్రాంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయములో భక్తులకు ఏర్పాటు చేసిన నూతన క్యూలైన్లు బారికేడింగ్ పరిశీలించిన వరంగల్ ఏఎస్‌పి శుభం ప్రకాష్, మట్వాడ సిఐ గోపి తదితరులు ఉన్నారు.

# స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** స్వయం ఉపాధికై శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత హాస్టల్ భోజన వసతితో పాటు ఉద్యోగం కల్పిస్తున్నందున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేడు గుండ్రపల్లిలో వెటర్నరీ ఎన్ఎస్ఎస్ శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి లో బుధవారం మామునూరు వెటర్నరీ కళాశాల అధ్యాపకుడిచే గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహిస్తున్నామని మండల పశువైద్య అధికారిని మమత తెలిపారు.

# పోస్టర్ ఆవిష్కరించిన రావుల

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాహుల్ హరీష్ రెడ్డి ఫోక్ సాంగ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అన్ని ప్రాంతాల వారు వారి వారి టాలెంట్ కలలను బయటకు తీసి ప్రజలకు చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు రచయిత గాయకుడు జెట్టి శంకర్, శ్రవణ్ కుమార్, మాటలలో నటించిన హరీష్ కొరియోగ్రాఫర్ రంజిత్ ధోని అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ వర్షన్ సమ్మెట నగేష్ లతో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, టెలికం మాజీ అడ్వైజర్ కమిటీ సభ్యులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు,యువజన నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, భానోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బన్సోడ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో మండల మీడియా సభ్యులు సమావేశమై అధ్యక్షుడు మీర్జా ముబీన్ అహ్మద్ బేగ్,ఉపాధ్యక్షుడు జాగరి అశోక్,వీరగంటి రాజు,ప్రధాన కార్యదర్శి అడప రమేష్,కార్యదర్శి సుభాష్ చంద్రబోస్,కోశాధికారి మాజిద్,కార్యవర్గ సభ్యులు చిటికేసి శ్రీనివాస్,కొక్కు సాకేత్,దేవేందర్,శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మీర్జా ముబీన్ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు,సీనియర్ పాత్రికేయులు,కమిటీ సభ్యుల సలహాలు సూచనల మేరకు ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శశాంక్,కేదారి ప్రవీణ్ కుమార్,పరమరాజ్యుల శివకుమార్,బెల్లంపెల్లి సురేష్,రాజబాబు,సంతోష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీద కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మన సనాతన హిందూ సేవా సమితి 85వ సేవా కార్యక్రమం, కార్యక్రమంలో భాగంగా చిన్న వయసులోనే భర్త ను కోల్పోయి పిల్లల చదువులు, పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ కరీమాబాద్ కు చెందిన సాంబారి సవిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఈ గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, సలహాదారు అంచూరి వేణు గోపాల్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, గంగిడి ధర్మారెడ్డి మేకల శశికాంత్, దీకొండ అమర్నాథ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ హసన్‌పర్తి మండలాధ్యక్షుడు డాక్టర్ బండి రజనీకుమార్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం హసన్‌పర్తి మండలంలోని కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపెల్లి గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, పార్టీకీ విధేయుడిగా పార్టీ కష్ట కాలంలో పనిచేసిన నాయకులను ఎంపీటీసీలుగా, సర్పంచులుగా గెలిపించాలని ఇన్‌ఛార్జులు ఎల్లావుల లక్ష్మ ణ్ యాదవ్, జట్టి రాజేందర్, బొమ్మగాని వెంకటేశ్‌గౌడ్, ఇతర పెద్దలు బీఆర్ఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరిధిలోని కొత్తపల్లి గ్రామాధ్యక్షుడు దండ్రి సాంబయ్య, మల్లారెడ్డిపల్లి గ్రామాధ్యక్షుడు అల్లా పరమేశ్, అర్వపెల్లి గ్రామాధ్యక్షుడు బైరగోని రామకృష్ణ, ముఖ్య నాయకులు కేతపాక చిన్ని చింతనూరి కిషన్, భారత్, గుండా శ్రీధర్, తొగరు భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

వెంకటాపూర్ ఎంపీఓ శ్రీనివాస్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో సానిటేషన్, వీధిలైట్ల ఏర్పాటు, మిషన్ భగీరథ త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉందని గ్రామస్తులు గ్రామస్తులు పేర్కొన్నారు. ఎంపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వీధిలైట్లను 10 రోజుల్లో ఏర్పాటు చేయాలని అలాగే సానిటేషన్ ఎప్పటికప్పుడు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి చందులాల్‌కు సూచించారు. అలాగే మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటికి అందేలా చూడాలని తెలిపారు. త్రాగునీరు అందని ఆవాసాలలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, రామాచారి, హెచ్ వి పుష్పకుమారి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.